## ప్రజాధరణ పొందినది ‘ప్రజాపక్షం’




# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 17 జనవరి , 2025 | పేజీలు :06


# నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

### -రూ.10 లక్షలు మంజూరు : ఎమ్మెల్యే విజయరమణరావు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీలక్ష్మి నరసింహాస్వామి ఆలయ కమిటీ నూతన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారిని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నూతన పాలక మండలి ఛైర్మన్‌గా బొడ్డుపల్లి సదయ్య, ధర్మకర్తలుగా శ్రీపతి సుమన్, ఆడెపు సౌందర్య, ఇట్యాల సతీష్, తాళ్లపల్లి రాజమౌళి, గాజుల సురేష్, ముడుసు శ్రీనివాస్, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఆలయ పూజారి లక్ష్మి నరసింహాచార్యులచే దేవాదాయ, ధర్మదాయశాఖ ఇన్స్‌పెక్టర్ సుజాత, కార్యనిర్వాహక అధికారి ముద్దసాని శంకర్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు. వీరిని ఎమ్మెల్యే అభినందిస్తూ సత్కరించారు. ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని, పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామినిచ్చారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను ఎమ్మెల్యే అభినందించారు. అందుగులపల్లి నుంచి దేవునిపల్లి వరకు ఆగిన రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని, ఆలయ అభివృద్ధిలో తాను ముందుంటానని తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు ఆలయ ఈవో శంకర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు బండారి రాంమూర్తి, అప్పన్నపేట సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, బొక్కల సంతోష్, కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు ఎడెల్లి శంకర్, బొంకూరి అవినాష్, ఆరె సంతోష్, కలబోయిన మహేందర్, గుర్రాల రాజు, చీకటి లక్ష్మి నారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో ఆరోగ్యంపై ఒత్తిడి దూరం


వివరాలు మెయిన్ పేజీల్లో...

### 13 మంది ఎఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతులు
### అభినందించి ర్యాంకులు అందజేసిన సీపీ శ్రీనివాస్

# జూదం స్థావరాలపై దాడులు




జిల్లా ఎస్‌పి జానకి షర్మిల

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జిల్లా ఎస్‌పిజానకి షర్మిల ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా పోలీసులు నానోజీ మహారాజ్ జాతరలో ఉన్న పేకాట కేసినోలను అరికట్టారు.సారంగాపూర్ మండలం బండ రేవు తాండలో భారీ ఎత్తున పేకాట ఆడుతున్న దృశ్యాలు పోలీసులకు తెలుసుకున్న తర్వాత,వారు ప్రత్యేకంగా పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టపరిచారు.ఈ క్రమంలో,పోలీసులు మూడు బృందాలతో జూదం ఆడే ప్రదేశాలను గాలించి దాడి చేశారు.పేకాటరాయుళ్లు జాతర ముసుగులో టెంట్లను వేసి దుకాణాల మాదిరిగా పరిచయం చేసుకుని జూదం ఆడుతున్నారు. పోలీసులు వాటిని చాకచక్యంగా గుర్తించి ఆకస్మికంగా దాడి చేశారు.ఈ దాడి కారణంగా జూదరులు తమ స్థావరాలను విడిచిపెట్టి పారిపోయారు.మహారాష్ట్ర నుంచి వచ్చిన పేకాటరాయుళ్లు మూడు రోజుల పాటు ఈ జాతరలో జూదం ఆడేవారని సమాచారం.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ,పేకాట జూదం కుటుంబాలను ఆరికట్టేలా పనిచేస్తోంది. జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవు,అని హెచ్చరించారు.ఆమె భక్తి భావంతో జాతరను జరపాలని సూచించారు.జూదం తో కాకుం డా, పండగ లలో జూదం చేసే వారిపై తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆమె చెప్పుకొచ్చారు.

# లబ్ధిదారుల జాబితా రూపకల్పనకు పకడ్బందీగా పరిశీలన


### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఆహార భద్రత(రేషన్)కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ,వార్డు సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్ లతో కలిసి ఆమె వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందేలా సమగ్ర లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాల కు సంబందించి అర్హులైన లబ్ధిదారుల ఎంపికను ఈ నెల 19వ తేదీలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ,పంచాయతీ రాజ్,వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అర్హులను గుర్తించాలని తెలిపారు.నూతన రేషన్ కార్డుల జారీకి కుటుంబ ఆదాయం,భూములువంటి విషయాలను ప్రమాణికంగా తీసుకోవాలన్నారు.ఇప్పటి వరకు వివిధ పథకాలకు సంబందించి అధికారులు గుర్తించిన లబ్ధిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజాపాలనలో వివిధ పథకాలకై ధరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు,పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లు దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు.రైతు భరోసా పథకానికి సంబందించి పంటను సాగు చేస్తున్న భూములను పారదర్శకంగా గుర్తించాలని తెలిపారు.సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు,వెంచర్లు,సాగునీటి ప్రాజెక్టులు,చెరువులు,కాలువలు,రైల్వే లైన్,రహదారుల కోసం తీసుకున్న తదితర భూముల వివరాలు జాబితాలో ఉండరాదని,సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఇప్పటి వరకు సర్వే పూర్తికాని అర్హులందరూ ఎంపిడిఓ,మున్సిపల కార్యలయాల్లో తమ వివరాలు తెలియజేయాలని, ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్(6305646600) ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో నిర్మల్,బైంసా ఆర్డీఓలు రత్నకళ్యాణి,కోమల్ రెడ్డిలు,జెడ్పీ సిఈఓ గోవింద్,సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, అధికారులు, పాల్గొన్నారు.

# మెప్మా ఆర్పీల ధర్నా

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ వద్ద గురువారం మెప్మా ఆర్పీలు ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వర్ణలత మాట్లాడుతూ తమకు ప్రభుత్వం నుండి ఆరు నెలల జీతాలు విడుదలవ్వగా కేవలం ఐదు నెలలే చెల్లించి ఒకనెల జీతం ఆపారని ఎందుకు ఆపారని అడిగితే సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనకపోవటంతో ఒక నెల జీతాలు ఆపేమని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన ప్రతి సర్వేలో మేం పాల్గొన్నప్పటికీ కొన్ని అనారోగ్య కారణాలతో కొంతమంది కుటుంబంలో సర్వేలో పాల్గొనలేదని దాన్ని కారణంగా చెబుతూ జీతాలు ఆపటం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పై అధికారులు స్పందించి జీతాలు వచ్చేలా చూడాలని కోరారు. ఇదే విషయమై మెప్మా పీడీ రాజేందర్‌ను వివరణ కోరగా జీతాలు అందరికి ఇచ్చా



మని సమగ్ర కుటుంబ సర్వేలలో పాల్గొనాలని కొంతమంది సిబ్బందికి సర్వేలో పాల్గొనకపోవటానికి కారనం వివరణ ఇవ్వాలని కోరగా కొంతమంది ఇచ్చారని మరి కొంతమంది వివరణ ఇవ్వలేదని పై అధికారుల ఆదేశాలను ప్రకారం నడుచుకుంటున్నామని తెలిపారు.

## రేషన్ కార్డుల తనిఖీ



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామపంచాయతీ, బూర్గుల్ గ్రామపంచాయతీ, గున్కుల్ గ్రామపంచాయతీల పరిధిలో మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ గంగాధర్‌లు గురువారం రేషన్ కార్డుల వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు రేషన్ కార్డులో లబ్దిదారులు, రేషన్ కార్డులో నమోదుకాని వారి వివరాలు సేకరించారు. దీంతోపాటు ఇప్పటి వరకు ప్రభుత్వం ద్వారా అందించన సంక్షేమ ఫలాలు తదితర వివరాలను నమోదు చేసుకుని ఉన్నతాధికారులకు వివరాలు తెలియపర్చాలని వారు సూచించారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/బోధన్: బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని 142మంది కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడుగు గంగాధర్, తహసీల్దార్ విఠల్, మున్సిపల్ ఛైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్యం కాని భూముల సర్వే



ప్రజాపక్షం / నందిపేట్ :నందిపేట్ మండలంలో సాగుకు యోగ్యం కాని భూముల సర్వే చేస్తున్నట్టు మండల వ్యవసాయాధికారిణి జ్యో త్స్న భవాని తెలిపారు. గురువారం బాద్గుణ, మాయాపూర్, ఖుదావన్‌పూర్, నందిపేట్, చింరాజ్‌పల్లి, మల్లారం గ్రామాలలో సర్వే చేశామని చెప్పారు. 17న ఉమ్మెడ, వన్నెల్, సిద్దాపూర్, వెల్మల్, లక్కంపల్లి, 18న కొండూరు, జొర్పూర్, వెల్మల్, తల్వేద, 19న బజార్ కొత్తూరు, షాపూర్, అయిలాపూర్, కం ఠం గ్రామాలలో సర్వే ఉంటుందని ఆమె చెప్పారు.

## సేవాలాల్ దీక్ష గురువును సన్మానించిన ఎమ్మెల్యే..



ప్రజాపక్షం/బైంసా : సేవాల్‌ల్ దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ ను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గురువారం తన నివాసంలో సత్కరించారు.ఫిబ్రవరి 16న అమ్మ వారి క్షేత్రమైన బాసర లో సేవలాల్ జయంతి ని భారీ స్థాయిలో జరుపుకోనున్న సందర్భంగా బంజారా నాయకులు ఎమ్మెల్యే ను కలిశారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ కు బాసర తో అనుబంధం ఉందని,అప్పట్లో 45 రోజుల పాటు అమ్మ వారి క్షేత్రంలో సేవలాల్ మహారాజ్ తపస్సు చేసారన్నారు.స్థల పురాణంలో చరిత్ర ఉందన్నారు.అందులో భాగంగానే భారీ స్థాయిలో వేడుకలు జరుపుకుంటున్నామని,కార్యక్రమనికి తెలంగాణ,మహారాష్ట్ర, బంజారా ఎమ్మెల్యే,ఎంపి లను ఆహ్వానిస్తున్నామన్నారు. వేలాది భక్తగణం హాజరు అవుతారని,అందరికి అన్నదానం చేయడానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాని మోదీ

### పధాని చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే..



ప్రజాపక్షం/బైంసా : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన మాట ప్రకారం నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేయడ ం జరిగిందని,తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.గురువారం పెండ్ పెల్లి గ్రామంలో పసుపు పంట పొలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పసుపు బోర్డు ఏర్పాటు వల్ల రైతాంగానికి మద్దతు ధరతో పాటు మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయన్నారు.పసుపు బోర్డ్ చైర్మన్ గా పల్లె గంగారెడ్డి కి బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందన్నారు.బోర్డు ఏర్పాటు కు కృషి చేసిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్,ఎంపి అరవింద్ కు కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం పసుపు రైతు రామును సన్మానించారు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి,నాయకులు పండిత్ రావ్ పటేల్,మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్,రాజేశ్వర్,సాయన్న చందర్ పటేల్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బడి బయటి పిల్లల గుర్తింపు



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ అచ్చంపేట్ కాంప్లెక్స్ పరిధిలోని మాగి హాబిటేషన్ పరిధిలో బడి బయటి పిల్లలను గుర్తించినట్లు సీఆర్‌పీ శ్రీధర్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం మండల విద్యాధికారి పర్యావేక్షణలో బడి ఈడు పిల్లలు బడి బయట ఉండకుండా వారిని గుర్తించి బడిలో చేర్పిస్తున్నామన్నారు. అందులో భాగంగా మాగి గ్రామంలో 9వ తరగతి చదువుతూ మద్యలో బడి మానేసిన విద్యార్థినిని గుర్తించి సంక్రాంతి సెలవుల అనంతరం మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చేర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం కాంప్లెక్స్ పరిధిలోని అన్ని హాబిటేషన్లలో ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. 5 నుండి 14 సం.ల లోపు విద్యార్థులను గుర్తించి స్థానిక పాఠశాలలో చేర్పిస్తామన్నారు. తమ పిల్లలను బడిలో చేర్పించేందుకు తల్లితండ్రులు తమతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాగి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే బాన్సువాడ అభివృద్ధి

### మునిసిపల్ వైస్‌ఛైర్మన్ షేక్ జుబేర్



ప్రజాపక్షం / బాన్సువాడ : బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి, కెసిఆర్ కృషితోనే అభివృద్ధి పనులు జరిగాయని మునిసిపల్ వైస్‌ఛైర్మన్ షేక్‌జుబేర్ అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షేక్ జుబేర్ మాట్లాడారు. బాన్సువాడ పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ కవితకు బారాస శ్రేణులు ఘన స్వాగతం పలకడంతో కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన మొదలైందన్నారు. ఎమ్మెల్సీ కవిత విలేకరుల సమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ తరఫున గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సంవత్సర కాలంలో ఎన్ని కోట్ల నిధులు బాన్సువాడ కోసం తెచ్చారని ప్రశ్నిస్తే ఆమెకు సమాధానంగా ఎమ్మెల్యే సమాధానం చెప్పాల్సి ఉండగా కిందిస్థాయి నాయకులు ప్రెస్‌మీట్ పెట్టి ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించే నైతిక హక్కు వారికి లేదన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితోనే ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పనులు చేశారని నాయకులు చెప్పాల్సిన అవసరముందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీతోనే నాయకులకు గుర్తింపు వచ్చిందని సంగతి మరిచిపోవద్దన్నారు.

నియోజకవర్గంలో రుణమాఫీ పూర్తిగా చేస్తే నాయకులను సన్మానిస్తా...


బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు రెండు లక్షల రుణమాపీ చేశామని గొప్పలు చెబుతున్నారని, నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా సరే రెండు లక్షల రుణమాఫీ చేసినట్లు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రవిందర్ రెడ్డి, కాసుల బాలరాజు రుజువు చేస్తే వారిని పూలమాలతో ఘనంగా సత్కరిస్తానని మునిసిపల్ వైస్‌ఛైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో మంజూరైన పనులను చేస్తున్నారు తప్ప కొత్తగా అభివృద్ది పనులకు నిధులు తీసుకురాలేదన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎకరాకు రూ. 10 వేలు సకాలంలో అందించి రైతన్నకు అండగా ఉంటే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమాన్ని పక్కనబెట్టి రైతు బరోసా పేరుతో రూ. 15 వేలు అందిస్తామని చెప్పి కేవలం రూ. 12 వేలు మాత్రమే ఇస్తామని రైతులను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన సమయంలో బుద్ది చెప్తారన్నారు. సంవత్సరం రైతు భరోసా ఎగ్గొట్టి రైతులను మోసం చేసినందుకు కాంగ్రెస్ నాయకులు రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. వర్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు తమ స్థాయిని తెలుసుకొని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్సీగా గెలిచిన జీవన్‌రెడ్డి ఎన్నిసార్లు బాన్సువాడకు వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఆరు గ్యారెంటీలను అమలుచేసేంతవరకు ప్రజలు రైతుల పక్షాన బిఆర్‌ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందన్నారు. రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ, మండల పరిషత్ మునిసిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడిస్తామన్నారు.

## నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



ప్రజాపక్షం/సారంగాపూర్ : సారంగాపూర్ మండలం బండరేవు తండాలో ప్రసిద్ధ నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే,బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.గిరిజన సోదరుల ఆరాధ్య దైవం నాను మహారాజ్ ఆలయాన్ని దర్శించుకోవడం,జాతర ఉత్సవాల్లో పాల్గొన్నాడం అనందగా ఉందన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్యాపక బృందం..



ప్రజాపక్షం/బైంసా: బైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్యాపక బృందం గురువారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తో భేటీ అయ్యారు.ప్రభుత్వం పియం ఉషా కింద కళాశాలకు ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం తో పనులు సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా కళాశాల సౌకర్యాలు,విద్యార్థుల చదువుల అంశంపై ఎమ్మెల్యే ఆరా తీశారు.పనులు తక్షణమే ప్రారంభించేలా అధికారులకు సూచనలు ఇస్తానని ఆయన అన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో కళాశాల ప్రిన్సిపల్ కర్రోల్ల బచ్చయ్య,వైస్ ప్రిన్సిపల్ కె.రఘునాథ్,అధ్యాపకులు,డా.భీమారావు,జి.సుధాకర్,డా.పి.జి.రెడ్డి ,డా.శంకర్,డా.ఓం ప్రకాష్,టి.సురేందర్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/దిలావర్‌పూర్ : దిలావర్ పూర్ మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో రూ.20లక్షల యం.జి.ఎన్,ఆర్,ఈ.జీ.ఎస్ నిధుల ద్వార నూతన సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,నాయకులు రావుల రాంనాథ్,మెడిసమ్మ రాజు,సత్యం చంద్రకాంత్,రాజేష్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సమస్యల పరిష్కారానికి పరిష్కార వేదిక

ప్రజాపక్షం / బాన్సువాడ :విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం బాన్సువాడ డివిజన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే పరిష్కా వేదికలో వినియోగదారులు తమ సమస్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేసి సమస్యలను పరిష్కరించుకోవాలని ఏడిఏ సంజీవ్ రావు తెలిపారు. డివిజన్ పరిధిలోని బాన్సువాడ రూరల్, బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలకు చెందిన వినియోగదారుల సమస్యలను ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వినియోగదారులు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రైతు భరోసా సర్వేను పరిశీలించిన మండల ప్రత్యేకాధికారి



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలో జరుగుతున్న రైతు భరోసా సర్వేను డిఆర్డిఓ, మండల ప్రత్యేకాధికారి కాళిందిని గురువారం వరి శీలించారు. ఈ సందర్భ ంగా సర్వే చేపడుతున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కా ని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని సూచించారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు, నాలా కన్వర్షన్ జరిగిన భూముల 3, లేఔట్ ఉన్న భూములు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలన్నారు. మండల ఎంపిఓ గోవర్ధన్, కార్యదర్శి సంధ్య తదితరులున్నారు.

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌జి-3 జి.ఎం



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను గురువారం రామ గుండం 3ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా వారికి సింగరేణి సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్ ను అందజేసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మ్యాన్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు అందజేసిన ఎఎస్ఐ



**ప్రజాపక్షం/ రామగిరి :**రామగిరి మండలం సెంటనరీ కాలనీలో జరుగుతున్న శ్రీపాద క్రికెట్ పోటీల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఏఎస్ఐ అందజేశారు.రామగిరి మం డల కేంద్రంలోని సెంటినరీ కాలనీ రానీ రుద్రమదేవి క్రీడా మైదానంలో జరుగుతున్న దివంగత మాజీ స్పీకర్ శ్రీపాద కప్ స్మారక క్రికెట్ కప్ టోర్నమెంట్లో గురువారం జరిగిన బోయిన్ పేట కమాన్పూర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో బోయిన్ పేట్ జట్టు సభ్యుడు భూమయ్యకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు ను రామగిరి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై వినోద్ కుమార్ అందజేశారు.

## జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యుడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌జి-3జిఎం



**ప్రజాపక్షం/ రామగిరి :** జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ను గురువారం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శబరిమల యాత్రకు అయ్యప్ప స్వాములు



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయం నుండి శబరిమల యాత్రకు గురువారం స్థానిక అయ్యప్ప స్వాములు బయలుదేరి వెళ్లారు. ఆలయ పూజారి కమ్మల చంద్రశేఖరశర్మ, గురుస్వామి గోపగాని రాములుగౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇల్లందుల శ్రీనివాస్, తాటిపల్లి శివప్రసాద్, తొడుపునూరి సునీల్, బిరెల్లి ప్రకాష్‌లతోపాటు పలువురు స్వాములు ఇరుముడి ధరించి రైలులో శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్లారు. అయ్యప్ప స్వాములకు వారి కుటుంబసభ్యులు, భక్తులు రామగుండం రైల్వే స్టేషన్‌లో వీడ్కోలు పలికారు.

## ముగిసిన పీర్‌బాబా పహాడీ దర్గా ఉరుసు ఉత్సవాలు



**ప్రజాపక్షం/రామగిరి:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని బేగంపేట గుట్టపై గల పీర్ పహాడీ బాబా దర్గా ఉరుసు ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిసాయి. బుధవారం ప్రారంభమైన ఉర్స్ ఉత్సవాలు బుధవారం రాత్రి పీర్ పహాడీ సాబ్ కు వివిధ గ్రామాల నుండి సందల్ గంధం తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. రాత్రి అంతా స్వామివారి వద్ద కవాలి తదితర ప్రోగ్రాంలు నడిచాయి. భారీ ఎత్తున దుకాణాలు వెలిశాయి. రాత్రి నుండే భక్తులు గుట్ట పైకి ఎక్కి స్వామి వారి వద్ద ఫాతిహా పూజ నిర్వహించి స్వామి వారి వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఈ ఉత్సవాలకు గాను గోదావరిఖని ,పెద్దపల్లి కరీంనగర్, రామగుండం, మంథని తోపాటు కమాన్ పూర్, ఎనిమిదవ కాలనీ తోపాటు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. అలాగే కరీం ఆధ్వర్యంలో అశ్వం యొక్క విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి. ప్రతి రజబ్ లో ఈ వేడుకలు ఉరుసు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఉర్సు ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రామగిరి ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని కేషనపల్లి గ్రామానికి చెందిన పాశం రాజమ్మ అనారోగ్యంతో బాధ పడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆపరేషన్ వైద్య ఖర్చుల కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసు కోగా, 2.50 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకుడు ఎల్ వో సి చెక్కును బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్యం కోసం సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఎసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాజమ్మ, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### బాధిత కుటుంబానికి సేవా సమితి చేయూత



**ప్రజాపక్షం/గోదావరిఖని :** మంచిర్యాల జిల్లా మందమర్రి రామకాలనీకి చెందిన మల్లేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్య చికిత్సకు రూ.లక్షలు ఖర్చు చేయడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ విషయం తెలియడంతో గోదావరిఖని ఎన్టీపీసీలోని శ్రీ సీతారామ సేవా సమితి వారు మల్లేష్ కుటుంబానికి చేయూతను అందించారు. గురువారం దాతలు అందజేసిన 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, వైద్య చికిత్స పరికరాలను మందమర్రిలోని మల్లేష్ ఇంటికి వెళ్లి అందజేసినట్లు సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కంది సుజాత, కొండు రమాదేవిలు పాల్గొన్నారు.

### పేద విద్యార్థినికి విహెచ్ఆర్ ఫౌండేషన్ చేయూత



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక 14వ డివిజన్ చైతన్యపురి కాలనీకి చెందిన పేద విద్యార్థిని తప్పెట్ల సౌజన్య న్యాయవాద కోర్సు చేసేందుకు విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వ్యాళ్ల హరీష్‌రెడ్డి అందజేసిన రూ.7 వేల నగదును ఫౌండేషన్ సభ్యులు గురువారం ఆమెకు అందజేశారు. సౌజన్య తల్లి ఇటీవల మరణించ డంతో ఆమె పెద్దకర్మ కోసం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. తల్లి మరణం, అనారో గ్యంగా తండ్రి వైద్య చికిత్స, తమ్ముడి పోషణకై లాసెట్‌లో ర్యాంకు, ఉస్మానియా యూనివర్సిటిలో సీటు వచ్చినప్పటికి ఆర్థిక ఇబ్బందుల కారణంగా కళాశాలలో చేరలేదు. సౌజన్య ఇబ్బందులు తెలుసుకున్న స్థానిక కోలాటం సభ్యులు, కళాకారులు, ఫౌండేషన్ సభ్యులు హరీష్‌రెడ్డికి తెలియజేయడంతో ఆయన చేయూతను అందించారు.

## ఇఫ్టూ రాష్ట్ర సదస్సు గోడపత్రికల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/రామగుండం :** గోదావరిఖనిలోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో 18న చేపట్టనున్న ఐఎఫ్‌టియు. రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ రామగుండం పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకాలనీలో ఇఫ్టూ నాయకులు గురువారం గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవాలంటే సంఘటిత ఉద్యమాలే శరణ్యమని ఇఫ్టూ భావిస్తుందని జిల్లా కార్యదర్శి దాముక లచ్చన్న అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, వెంకన్న, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతితో పెరగనున్న బాధ్యత

### 13 మంది ఎఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతులు

### -అభినందించి సిపి శ్రీనివాస్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పోలీసుశాఖలో పదొన్నతి ద్వారా స్థాయితోపాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ అన్నారు. గురువారం రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో ఎఎస్ఐలుగా పనిచేస్తూ ఎస్.ఐ.లుగా పదొన్నతి పొందిన 13 మంది అధికారులను కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అభినందించారు. వారికి ర్యాంక్, పదొన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు ఏవిధంగా పని చేశారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదొన్నతులు పొందాలన్నారు. కష్టపడి పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో మానసిక, శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ/అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచి ఏసీపీ రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్‌రావు, పోలీసు అధికారుల సంక్షేమ సంఘం కమీషనరేట్ శాఖ అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.

# సిఎం, మంత్రి, ఎమ్మెల్సీ చిత్రపటాలకు క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కృషితో ప్రభుత్వం ఒక టిఎంసి నీరు విడుదల చేయడంతో జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేశారు. గోదావరి నది లిఫ్టులపై ఆధా రపడి పంట సాగు చేస్తున్న పరీవాహక ప్రాంత రైతులు నది నీటిమట్టం తగ్గిపోవడంతో ఆందోళన చెందుతున్న విషయాన్ని ధర్మపురి ఎంఎల్‌ఎ,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సిఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఒక టిఎంసి నీటిని గోదావరినదిలోకి విడుదల చేయాలని కోరారు. అనంతరం విడుదల చేసిన నీటిని నాయకులతో కలిసి దమ్మన్నపేట వద్ద నీటిని పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రైతుల హర్షాతిరేకల మధ్య లిఫ్టును విప్ ప్రారంభించారు. అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి చిత్రపటానికి విప్ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సంగనబట్ల దినేష్, వేములరాజేష్, మండల ఎఎంసి చైర్మన్ చిలుముల లావణ్య, వైస్ చైర్మన్ సంగ లక్ష్మణ్,డైరక్టర్ ఎన్నం మధుకర్‌రెడ్డి,కుంట సుధాకర్, ఎదులాపురం మహెందర్,రంగు అశోక్,అరికిల్ల సతీష్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా

### విజయలక్ష్మీ దేవేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా జగిత్యాల పట్టణానికి చెందిన జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాటి పర్తి విజయలక్ష్మీ దేవేందర్‌రెడ్డి నియమితుల య్యారు. అఖిల భారత మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా జీ, జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తాన నియమకానికి సంబంధించిన ప్రతిపాదనను తక్షణమే అమలులోకి వచ్చేలా ఆమోదించారని రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు తెలిపారు. గురువారం గాంధీ భవన్‌లో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు చేతులమీదుగా తాన నియమాక పత్రం అందుకున్నట్లు విజయలక్ష్మీ దేవేంధర్‌రెడ్డి తెలిపారు. ఎఐఎంసి అధ్యక్షురాలు లంబాజీ, సునీతారావు ఆదేశాల మేరకు జిల్లాలో కాంగ్రెస్ బలోపేతం, ,చైతన్యవంతానికై కృషి చేస్తానని పేర్కొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** యువత చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎస్ఐ కోసన రాజు అన్నారు. ఈ సందర్బంగా మండల కేంద్రంలోని పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు చిప్ప రాజం రాజవ్వ స్మారకార్థంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానం కార్యక్రమానికి హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్బంగా ఎస్ఐ మట్లాడుతూ సత్ప్రవర్తనతో పాటు , క్రీడల్లో రాణిస్తు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని , క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతకు తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సంధిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతిరెడ్డి, బిజెపి మండలాధ్యక్షులు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, పద్మశాలి సంఘం మాజీ మండలాధ్యక్షులు రవీంధర్, నాయకులు మల్లయ్య, సత్యనారాయణగౌడ్, చిప్పా ఆంజనేయులు పద్మశాలి కుల బాంధవులు తదితరులు ఉన్నారు.

## సావిత్రిబాయిఫూలే జాతీయ ఐకాన్

### అవార్డుకు ఎంపికైన మల్యాల సతీష్‌కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ వారు నిర్వహిస్తున్న ఐదవ వార్షికోత్సవ వేడుకలు, సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని, సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన మల్యాల సతీష్ కుమార్ సమాజ సేవ కళారంగం, తాన పత్రికా రచనలతో చైతన్య పరుస్తున్నందుకుగాను సతీష్‌ను గుర్తించి సావిత్రిబాయి పూలే జతీయ ఐకాన్ అవార్డును 20న రవీంద్రభారతీ, హైదారాబాద్‌లో ప్రధానం చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారులు సమాజ సేవకులు పాల్గొంటారని సంస్థ అధినేత్రి డాక్టర్ ఎస్. సరోజనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## సౌదీ బాధితుడి గురించి స్పందించిన సిఎంఒ

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** వీసా గడువు ముగిసి సౌదీ అరేబియాలో చిక్కుకున్న జగిత్యాల పట్టణానికి చెందిన కుక్కల చిన్న భీమయ్యను ఇండియాకు వాపస్ తెప్పించాలని అతని భార్య గంగలక్ష్మి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెయిల్ ద్వారా చేసిన విజ్ఞప్తి చేసింది. అనంతరం ముఖ్య మంత్రి కార్యా లయం (సీఎంఒ) స్పందించింది. సాధారణ పరిపాలన శాఖ ప్రవాసీ భారతీయుల విభాగం (జీఏడి ఎన్నారై) ముఖ్య కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, సౌదీ అరే బియా రియాద్ లోని భారత రాయబార కార్యాలయానికి వైర్ మెసేజ్ పంపారు. భీమయ్య కుమా రుడు సునీల్ కు బోన్ మారో (ఎముక మూలుగు)మార్పిడి చికిత్సకు దాతగా భీమయ్యను సౌదీ నుంచి అత్యవసరంగా తెప్పించాల్సి ఉంది. ఇదిలా ఉండగా కాంగ్రేస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ఎక్స్ లో చేసిన విజ్ఞప్తికి రియాద్ లోని ఇండియన్ ఎంబసీ స్పందించింది. సౌదీ లోని సామాజిక సేవకులు గాజుల నరేష్, మీర్జా బేగ్, మహ్మద్ ఫారూఖ్ అహ్మద్ లు స్థానిక అధికారులతో, ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేస్తున్నారు.

## పగడ్బందీగా ప్రభుత్వ పథకాల సర్వే

### కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** ప్రభుత్వ పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలో చేపడుతున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను సబ్‌కలెక్టర్ ఆకస్మీకంగా సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పులు లేకుండా సర్వే సిబ్బంది సర్వేను పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం లేని భూముల వివరాలు నమోదు చేయకూడదన్నారు. వివిధ పనులపై ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణ కింద తీసుకున్న భూములకు రైతు భరోసా ఇవ్వకూడదన్నారు. రాళ్లు, గుట్టలు గల భూములను పరిశీలించాలని సూచించారు. రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో అన ర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బం దీగా చేపట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని వ్యవసాయ కూలీలు నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు పనిచేసిన కుటుంబాలను గుర్తించి జాబితాను రూపొందించి గ్రామ సభల్లో ప్రవేశపెట్టాలని అన్నారు. సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో కాగజ్‌నగర్ తహసీల్దార్ టంకసాల కిరణ్‌కుమార్, ఎంపీడీఓ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపిలు ప్రథమ చికిత్సలే చేయాలి

### - మండల వైద్యాధికారిణి సారియా



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఆర్‌ఎంపి, పిఎంపిలు ప్రథమచికిత్స మాత్రమే అందించాలని సిజేరియన్లు, ప్రిస్క్రిప్షన్లు లేకుండా హైడోస్ మందులు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట వైద్యాధికారిణి సారియా అంచుమ్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంతో పాటుగా గొల్లపల్లి గ్రామంలో ఆర్‌ఎంపి చికిత్స కేంద్రాలను సీజ్ చేశామన్నారు. వ్యాధి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రథమచికిత్స కేంద్రాలకు రిఫర్ చేయాలని సొంత వైద్యం చేయకుడదన్నారు. సర్టిఫైడ్ ఉంటేనె వైద్యం చేయడానికి అర్హులన్నారు. వైద్యం వికటించి ప్రజల ప్రాణాలు పోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనుమానిత కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. సొంత వైద్యం చేయకూడదని మెడికల్ అధికారుల దగ్గరకు వెళ్ళాలని సూచించినట్లు తెలిపారు.

## మందకృష్ణ మాదిగ జిల్లా పర్యటన

### ఘనంగా స్వాగతం పలుకుదాం : లక్ష్మణ్ మాదిగ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మందకృష్ణ మాదిగ జిల్లా పర్యటన సందర్భంగా డబ్బు చప్పుళ్ళతో ఘనంగా స్వాగతం పలుకాలని ఎంఎస్‌ఎస్‌పి జిల్లా అధ్యక్షులు కానపురం లక్ష్మణ్‌మాదిగ అన్నారు. గురువారం ఆయన విలేకరుల ప్రకటనలో మాట్లాడారు. రాజన్నసిరిసిల్లాకు మందకృష్ణమాదిగ జనవరి 24న సిరిసిల్లాకు రానున్నారని వారికి డప్పుచప్పుళ్ళతో స్వాగతించాలని పెద్ద ఎత్తున ర్యాలీ మాదిగ సోదరులందరు స్వాగతం పలకాలని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కోల్వాయి గ్రామంలో సంక్రాంతి ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా గురువారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో కాకజట్ (అశోక్‌టీం) విజేతగానిలువగా హెల్పింగ్ హండ్స్(లక్ష్మణ్‌టీం)రన్నర్‌గా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేకులపల్లి మాజీ సర్పంచ్ అనిల్ , తాళ్ల ధర్మారం మాజీ సర్పంచ్ నల్ల మహిపాల్‌రెడ్డి, పిఎసిఎస్‌చైర్మన్ నవీన్‌రావు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ చల్ల లక్ష్మణ్, తుపాకుల తిరుపతి, మధు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాల సభ్యులను టీపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పరామర్శించారు. ఈ మేరకు మల్లాపూర్, ముత్య ంపేట, సాతారం గ్రామాలలో పర్యటించి పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన వెంట పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అంతడుపుల నర్సయ్య, మరిపెల్లి మల్లయ్య, నర్సరెడ్డి, సోమయ్య తదితరులు ఉన్నారు.

## కాలనీ పనుల జాప్యంపై ఆగ్రహం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని ఐ.బి.కాలనీ టీ2 క్వార్టర్లను సింగరేణి ఆర్జీ1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్ గురువారం సందర్శించారు. గత సందర్శనల్లో కాలనీవాసులు చేసిన ఫిర్యాదులు, విజ్ఞప్తులను త్వరలో పరిష్కరిస్తామని జీఎం తెలిపారు. రహదారి మరమ్మత్తులు చేపడ్తామని, తాగునీరు, మురుగు కాలువల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. పనుల జాప్యంపై జీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జీఎం వెంట సివిల్ ఇంజినీర్ దుర్గాప్రసాద్, సివిల్ సూపర్‌వైజర్ రాంచందర్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్స్‌పెక్టర్ ఉమేష్, అక్బర్అలీ ఉన్నారు.

# దాడి చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని బిజెపి ఆందోళన




**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్ :** మంచిర్యాల పట్టణంలో బిజెపి నాయకుడు మెట్టుపల్లి జయరామరావుపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిన ఖండిస్తు దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు గురువారం బిజెపి కార్యాలయం నుండి డిసిపి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. అనంతరం మంచిర్యాల డిసిపికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలుగా పని చేసిన ఇలాంటి దాడుల సంస్కృతి ఇక్కడ చోటు చేసుకోలేదని అన్నారు. గత ఏడాది నుండి యువకులను దురలవాట్లకు బానిసలను చేసి ప్రతిపక్ష నాయకులపై దాడులకు దిగుతున్నారని అన్నారు. ఎన్నడు లేని విష సంస్కృతిని తీసుకువచ్చారని ప్రశాంతంగా ఉన్న మంచిర్యాలను అలజడులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను బెదిరిస్తు వసూళ్ళకు పాల్పడుతున్న ఎమ్మెల్యే మాత్రం స్పందించకుండా దాడులు చేస్తున్న వారికి అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి విష సంస్కృతిని ప్రోత్సహించడం సరికాదని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికి ఉందని న్యాయబద్ధంగా కొట్లాడాలని హితవు పలికారు. ఇలాంటి దాడులు మళ్ళీ జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో డిజిపి కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని తెలిపారు. మంచిర్యాలలో శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పట్టణాన్ని ప్రశాంతంగా ఉంచడానికి ఇలాంటి దాడులకు ప్రేరేపిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గం అశోక్, పెద్దపల్లి పురుషోత్తం, నగునూరి వెంకటేశ్, గాజుల ముఖేష్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు

**ప్రజాపక్షం/జైనూర్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్త చాటాలని జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావ్, ఆసిఫాబాద్ మాజీ ఎంఎల్ఏ ఆత్రం సక్కు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి గెలుపొందేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ముఖీద్ అహేమద్, మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, మండల ముఖ్య నాయకులు మెస్రం అంబాజి, కోట్నక దౌలత్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు మసడె చరణ్, మార్సుకొల సుదర్శన్, మాజీ ఎంపిటిసి రమేష్, అహేమద్ ఖాన్, చందన్ శావ్, దత్తు, జన్నవార్ పవన్ కుమార్, పార గ్రామ అధ్యక్షుడు కుమ్ర భుజంగరావు, పేందుర్ ప్రకాష్, మాజీ డైరెక్టర్ గంగారాం, డోంగ్రే ప్రకాష్, దండుగుల మహేష్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతపై దాడికి తమకు ఎలాంటి సంబంధం లేదు

### కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాలలో ఎక్కడ గోడవ జరిగినా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావుకు అంటగట్టడం విపక్షాలకు రివాజుగా మారిందని కాంగ్రెస్ నేతలు అన్నారు. గురువారం మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్‌రావు, కౌన్సిలర్ గాజుల ముఖేష్‌గౌడ్, మట్టపల్లి లక్ష్మి పై డిసిపి భాస్కర్‌కు ఫిర్యాదు చేశారు. మిట్టపల్లి జయరామరావుపై దాడి ఘటనను ఎమ్మెల్యేపై రుద్దేందుకు వారు ప్రయత్నం చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి ఆరోపించారు. వ్యక్తిగత గొడవలు , భూతగాదాలను ఎమ్మెల్యే కనుసన్నల్లో జరుగుతున్నాయని అభియోగించడం శోచనీయమన్నారు. జయరామ్‌రావుపై దాడిలో ఎమ్మెల్యేకు ఎలాంటి సంబందం లేదని అన్నారు. ఈ దాడి ఉదయం జరిగితే రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అభివృదిద సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేను ప్రజల్లో పలుచన చేయడానికి బిజెపి, బిఆర్ఎస్ రెండు విపక్షాలు సంయుక్తంగా కుట్ర పన్నాయని ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఉబలాట పడిన రఘునాథ్‌రావుకు టికెట్ రాకపోవడంతో మతిభ్రమించి ఎమ్మెల్యేపై తప్పుడు అభియోగాలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కాంగ్రెస్‌శ్రేణులను క్రమశిక్షణలో ఉంచుతున్నారని శ్రేణులు గీత దాటేవిధంగా ప్రేరేపితం చేయవద్దని కోరారు. చట్టం తనపని చేసుకుపోతుందని తప్పు చేసే వారికి శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసో త్సవాల్లో కళా ప్రదర్శన

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రమాదాల నివారణకై హెల్మెట్ ఆవశ్యకత పై అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆట పాటలతో కళాప్రదర్శననిర్వహించారు.ఈ కార్రృమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంవిఐరామారావు అభిలాష్, ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత జిల్లా ప్రవేట్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మాదాడి సుధాకర్ రావు, జగిత్యాల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్‌ఎగ్బాల్, జగిత్యాల డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు తస్లీముద్దీన్, ట్రాఫిక్ సిబ్బంది తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రాగుల పరశురాం గౌడ్, ఎములవాడ మహిపాల్, పలిగిరి రాజేందర్,ప్రవీణ్, రమేష్, పోచయ్య, అశోక్, రాజ్ కుమార్, ప్రకాష్, రమ్య, రాజేశ్వరీ పాల్గొన్నారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/ దండేపల్లి :** సాగు భూములు, నూతన రేషన్ కార్డుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం దండేపల్లి మండలంలోని ముత్యంపేట, చింతపల్లి, మేదరిపేట గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న సాగుకు యోగ్యం కాని భూముల నిర్ధారణ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముత్యంపేట గ్రామంలో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి జరుగుతున్నటువంటి వెరిఫికేషన్ డ్రైవ్ ను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి స్థానికులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. చింతపల్లి గ్రామంలో కొత్త రేషన్ కార్డుల సర్వే తనిఖీ చేసి, అక్కడ ఉన్నటువంటి రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ భూముల ఫీల్డ్ వెరిఫికేషన్ ను కుడా పరిశీలించారు. మేదరిపేట గ్రామంలో రైతు భరోసా ఫీల్డ్ వెరిఫికేషన్ ను ప్రత్యక్షంగా పరిశీలించారు. కలెక్టర్ వెంట దండేపల్లి మండల తహసీల్దార్ సంధ్యారాణి,ఎంపీడీవో జాగర్లమూడి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి గోర్ల అంజిత్ కుమార్, నాయిబ్ తహసీల్దార్ విజయ,ఆర్ఐ బొద్దుల భూమన్న,అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజా హరీష్, శ్రావణ్ కుమార్,బి. శ్రావణ్ కుమార్ ఉన్నారు.

## అర్హత గల ప్రతి ఒక్కరికీ పరిహారం అందజేస్తాం

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల వరంగల్ ఖమ్మం విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను మంచిర్యాల ఆర్డిఓ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించి కార్యాలయానికి విచ్చిన బాధితులతో మాట్లాడారు. జాతీయ రహదారి 163 జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, అర్బిట్రేషన్ కొరకు ధరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్‌పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకుని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా ధరఖాస్తు చేసుకునేలా అవగాహణ కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నగదు ప్రోత్సాహకాలు అందజేత



**ప్రజాపక్షం/జైపూర్ :** జైపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వివి క్రికెట్ పోటీల్లో భాగంగా గురువారం రోజున మిట్టపల్లి, వెంకటరావుపల్లి జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో క్రీడారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ టీం సభ్యులకు మద్దతు తెలుపుతూ ప్రతి ఫోర్, సిక్స్‌కి, వికెట్ తీసిన క్రీడాకారులకు ఒక్కొక్క దానికి 100 రూపాయల చొప్పున నగదు రూపంలో బహుమతులను దుర్గ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మా ట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ ఏడాది పాలన విజయవంతమైన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా శరీరక ధృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు బాగా ఉపయోగపడతాయని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొవాలని, గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుశ్యా అవినాష్, భూమన్న, క్రికెట్ టీం కెప్టెన్ భీమిని సంజీవ్, క్రీడాకారులు భీమేష్, అరుణ్, అక్షయ్, తేజు, కామెర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అప్పగింత




**ప్రజాపక్షం /సిర్పూర్‌టి :** మండల కేంద్రం పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు (సిఇఐఆర్) పోర్టల్ ద్వారా ట్రేజ్ చేసి బాదితులకు అప్పగించడం జరిగిందని సిర్పూర్ టి ఎస్ఐ కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో రికవరీ చేసిన సెల్ ఫోన్లను గురువారం పోలీస్ స్టేషన్‌లో బాధితునికి అప్పగించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే సిఇఐఆర్ పోర్టల్ లో(www.ceir.gov.in) వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసినట్లయితే ఫోన్ రికవరీ చేయడం సులువు అవుతుందని, ఈ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/ మంచిర్యాల :** జవాహర్ నవోదయ విద్యాలయ సమితిలో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు ఈ నెల తేది 18న నిర్వహించబోయే పరీక్షలకు జిల్లా కేంద్రము తో పాటు లక్సెట్టిపేట, చెన్నూర్, మందమర్రి, బెల్లంపల్లి మండల కేంద్రాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రవేశ పరీక్షకు మొత్తం 1383 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విద్యార్థులను ఉదయం 11:30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించకూ డదని, విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు హాల్ టికెట్లను జవహర్ నవోదయ అధికారిక వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. హాల్ టికెట్లలో లక్షెట్టిపేట, మంచిర్యాలలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు పరీక్షా కేంద్రాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలుగా గుర్తించాలని తెలియజేశారు.